నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
## వైఎస్ఆర్ కడప
శనివారం 22 మార్చి 2025 : పేజీలు 8

# ఆపరేషన్ గరుడ

## మందుల దుకాణాలపై విజిలెన్స్ అధికారుల దాడులు



**కడప ప్రతినిధి - మేజర్ న్యూస్**

ఆపరేషన్ గరుడ పేరుతో విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు రాష్ట్ర వ్యాప్తంగా మందుల దుకాణాలు, ఏజన్సీలపై దాడులు నిర్వహించారు. కాలం చెల్లిన, నిషేదిత మందుల అమ్మకం, బిల్లులు వంటివాటిపై తనిఖీలు నిర్వహించారు. అందులో భాగంగా కడప పట్టణంలోని ఏడురోడ్ల సర్కిల్‌లోని మందుల దుకాణాలపై కడప విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అడిషనల్ ఏఎస్పీ జి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో దాడులు జరిగాయి. ఈ సందర్భంగా బిల్లులు లేని మందులను గుర్తించినట్లు తెలుస్తోంది. అదేవిధంగా డాక్టర్ సిఫార్సు, ఎటువంటి మందుల చీటీలు లేకుండానే మందులను అందజేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. రికార్డుల నిర్వహణ కూడా సరిగ్గాలేకపోవడంతో అధికారులు అసహనం వ్యక్తం చేశారు. దీనికి సంబంధించి కొన్ని దుకాణాలపై కేసులు నమోదు చేసి ఫైన్ వేసినట్లు సమాచారం.



# రసవత్తరంగా.. జెడ్పీ

### కొత్త ఎత్తులతో టీడీపీ

- చైర్మన్ ఏకగ్రీవం కాకుండా అడ్డుకునే యత్నం
- వైసీపీ జడ్పీటీసీలు గైర్హాజరయ్యేలా ఎత్తులు
- మరోవైపు వైసీపీలో మొదలైన లుకలుకలు
- వైసీపీ జడ్పీటీసీల రహస్య సమావేశం
- ఎంపీ అవినాష్‌తో సమావేశం రద్దు
- ఖరారు కానీ వైయస్ జగన్ పులివెందుల పర్యటన

**కడప బ్యూరో - మేజర్‌న్యూస్**

ఉమ్మడి కడప జిల్లా జడ్పీ చైర్మన్ ఎన్నిక రసవత్తరంగా మారుతోంది. మెజారిటీ జడ్పీటీసీలు ఉన్న వైసీపీని వ్యూహాత్మకంగా ఎదుర్కొనేందుకు టీడీపీ పావులు కదుపుతోంది. తమ పార్టీ తరుపున అభ్యర్థిని పోటీలో నిలపడంతో పాటు మెజారిటీ వైసీపీ జడ్పీటీసీలు చైర్మన్ ఎన్నికకు గైర్హాజరయ్యేలాఎత్తులు వేస్తోంది. ఫలితంగా కోరం లేక సమావేశం వాయిదా పడే అవకాశం ఉంది. టీడీపీ ఎత్తులకు పసిగట్టిన వైసీపీ తమ జడ్పీటీసీలను కాపాడుకునేందుకు ఈనెల 23, 24 తేదీలలో జడ్పీటీసీలతో క్యాంపు నిర్వహించాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో జడ్పీ రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది.

మరోవైపు వైసీపీలో లుకలుకలు మొదలయ్యాయి. జడ్పీటీసీలు అసంతృప్తితో రగిలిపోతున్నారు. ఒప్పందం మేరకు తమకు చెల్లిస్తామని చెప్పిన మొత్తం చెల్లించాలని పట్టుబడుతున్నారు. లేకుంటే తాము చైర్మన్ ఎన్నికకు హాజరయ్యేది లేదని తేల్చి చెబుతున్నారు. ఇదే విషయాన్ని కడప పార్లమెంటు సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డికి, వైసీపీ జిల్లా అధ్యక్షులు పి రవీంద్రనాధరెడ్డికి స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ఆమేరకు జడ్పీటీసీలు రహస్యంగా సమావేశమయ్యారు. తమ డిమాండ్‌ను పార్టీ అధినేత వైయస్ జగన్ దృష్టికి తీసుకెళ్ళాలని భావిస్తున్నారు. అయితే ఆపార్టీ చైర్మన్ అభ్యర్థి రాంగోవిందరెడ్డి మాత్రం జడ్పీటీసీల డిమాండ్‌కు అంగీకరించేది లేదని మొండికేస్తున్నట్లు సమాచారం.

## జడ్పీటీసీలతో వైసీపీ క్యాంపుకు యత్నం

ఉమ్మడి కడప జిల్లా జడ్పీ అసక్తికరంగా మారుతోంది. చైర్మన్‌గా ఉన్న ఆకేపాటి అమర్‌నాథ్ రెడ్డి రాజంపేట ఎమ్మెల్యేగా ఎన్నిక కావడంతో చైర్మన్ పదవికి రాజీనామా అనివార్యమైంది. ఆ తర్వాత చైర్మన్ ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల కాకపోవడంతో వైస్‌చైర్మన్‌గా ఉన్న ప్రొద్దుటూరు జడ్పీటీసీ శారద తొమ్మిది నెలలుగా ఇన్చార్జి చైర్‌పర్సన్‌గా కొనసాగుతున్నారు. దీంతో ఖాళీగా ఉన్న జడ్పీ చైర్మన్ ఎన్నిక నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం మిగతా 2పేజీలో

### కడప అటవీ పునరుద్ధరణ
# ప్రాజెక్టు ప్రారంభం



**కడప ప్రతినిధి, మేజర్‌న్యూస్ :**

అంతర్జాతీయ అటవీ దినోతసవం 2025 సందర్భంగా కడప జిల్లా అటవీ అధికారి వినీత్ కుమర్ స్థానిక అటవీ పునరుద్దరణ ప్రాజెక్టును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ ప్రాజెక్టులో ప్రధాన అంశాలను ఆయన వివరించారు. ప్రజాభాగస్యామ్యం, నర్సరీల్లో స్థానిక మొక్కల పెంపకం, అటవీ ప్రాంతాల్లో సహా తెరవెనుక నాశనమైపోయిన భూముల్లో మొక్కలు నాటడం వంటివి ఉంటాయని పేర్కొన్నారు. అటవీల ప్రాముఖ్యతను వివరించిన జిల్లా అటవీ అధికారి, ప్రజలు అటవీ సంరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్థానిక అడవులు వివిధ కారణాల వల్ల దెబ్బతింటున్నాయని, ముఖ్యంగా అటవీ ఉత్కంఠ, అడువుల్లో అగ్ని ప్రమాదాలు, వాతారణ మార్పుల వల్ల నష్టపోతున్నాయని తెలిపారు. పర్యావరణ సమతుల్యతను, జీవ వైవిధ్యాన్ని కాపాడేందుకు స్థానిక అటవీ పునరుద్దరణ ఎంతో అవసరమని ఆయన తెలిపారు. అందరూ అటవీ సంరక్షణలో భాగస్వామ్యం వాలని పిలుపునిచ్చారు. అంతర్జాతీయ అటవీ దినోత్సవాన్ని మిగతా 2పేజీలో

### రోడ్డు ప్రమాదంలో
# ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ మృతి



**ఏ.ఆర్ హెడ్ కానిస్టేబుల్ మృతి పట్ల ఎస్పీ సంతాపం**
**పోలీస్ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించాలని ఆదేశాలు**

**కడప ప్రతినిధి - మేజర్ న్యూస్**

జిల్లాలోని దువ్వూరు మండలం ఇడమడక చెక్ పోస్ట్ వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ మృతి చెందారు. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొనదాంతో ఏ.ఆర్ హెడ్ కానిస్టేబుల్ బండి నారాయణ (ఏ.ఆర్.హెచ్.సి 3238) మృతి చెందారు. ఈ మృతి పట్ల జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ విచారం వ్యక్తం చేశారు. హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసే సిబ్బంది అకాలమరణం పొందడం బాధాకరమన్నారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఏ.ఆర్ హెడ్ కానిస్టేబుల్ బండి నారాయణ పార్థివ దేహానికి మైదుకూరు సమీపంలోని స్వగ్రామం మిగతా 2పేజీలో



## హైవే రోడ్డు రైతులకు త్వరలో నష్టపరిహారం
4లో

## యువత మత్తు పదార్థాల రహిత సమాజానికి అంబాసిడర్ కావాలి
ఎక్సైజ్ సీఐ సీతారామరెడ్డి
5లో

## అంతర్జాతీయ అటవీ దినోత్సవం వేడుకలు



**కమలాపురం మేజర్‌న్యూస్ :** భారత ప్రభుత్వ కేంద్ర యువజన సర్వీసులు, క్రీడల మంత్రిత్వ శాఖ అనుబంధ సంస్థ నెహ్రూ యువ కేంద్ర సహకారంతో మదర్ థెరీసా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కమలాపురం నగర పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నందు అంతర్జాతీయ అటవీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హజరైనటువంటి ముఖ్య అతిథి రిటైర్డ్ డిస్టిక్ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ డాక్టర్ గుణశేఖర్ మాట్లాడుతూ అటవీసంపద్, సహజ వనరుల నిర్వహణ, సుస్థిరాభివృద్ధి గురించి మాట్లాడుతూ వాటిని భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత యువత పై ఉందన్నారు. ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రమేష్ బాబు సామాజిక అడవుల సెంపకం, రక్షిత అడవుల సంరక్షణ యొక్క ఆవశ్యకతను చాటి చెప్పారు. విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు.. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని . వ్యాసరచన మరియు వ్యక్తిత్వ పోటీల్లో ప్రతిభ చూపించిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డి. సత్యనారాయణ రెడ్డి ట్రస్ట్ చైర్మన్ జూటూరు విజయ్ కుమార్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## కడప అటవీ పునరుద్దరణ ప్రాజెక్టు ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

పురష్కరించుకొని స్థాకిక కడప అటవీ పునరుద్దరణ ప్రాజెక్టుకు సంబంధించిన పోస్టర్‌ను జిల్లా అటవీ కార్యాలయంలో విడుదల చేశారు. ప్రజలకు ప్రకృతి అందాలను అందుబాటులోకి తీసుకురావడం కోసం, నగరవనాలు అభివృద్ధి చేయబడుతాయన్నారు. ఇందులో జీవ వైవిధ్యం, సందర్శకుల కోసం సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు. కొత్తగా బద్వేలు, గండికోట వద్ద నగర వనాలు అభివృద్ధి చేయబడుతున్నాయన్నారు. ఇప్పటికే ఉన్న నగర వనాలను కడప రాజీవ్ గాంధీ నేషనల్ పార్కు వద్ద మరింత విస్తరించనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రొద్దుటూరు, బద్వేలు, కడప, పోరుమామిళ్ళకు చెందిన అటవీ అధికారులు, ఉప అటవీ అధికారులు పాల్గోన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ మృతి

(మొదటి పేజీ తరువాయి)



కేశిలింగాయపల్లిలో జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు ఏ.ఆర్ అదనపు ఎస్.పి బి.రమణయ్య, ఏ.ఆర్ డి.ఎస్.పి కె.శ్రీనివాసరావు, మైదుకూరు డి.ఎస్.పి జి.రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో అంత్యక్రియలు నిర్వహించారు. పుష్ప గుచ్చాలు ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు. పోలీస్ లాంఛనాలతో, అశ్రునయనాల మధ్య అంత్యక్రియలు జరిగాయి. శోక సంద్రంలో ఉన్న బండి నారాయణ కుటుంబ సభ్యులను పరామర్శించి పోలీస్ శాఖ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. బండి నారాయణ 1995 సంవత్సరంలో ఏ.పి.ఎస్.పి సెకండ్ బెటాలియన్, కర్నూలు లో కానిస్టేబుల్ గా ఉద్యోగ ప్రస్థానం ప్రారంభించి 2013 లో డి.ఏ.ఆర్ విభాగానికి కన్వర్షన్ లో చేరారు. భార్య బి.రమాదేవి, కుమార్తెలు దివ్య, నిత్యశ్రీ ఉన్నారు. దివ్య వివాహం కాగా, నిత్యశ్రీ డిగ్రీ విద్యనభ్యసిస్తున్నారు. మైదుకూరు అర్బన్ సి.ఐ సయ్యద్ హాషం, మైదుకూరు రూరల్ సి.ఐ శివశంకర్, ఆర్.ఐ ఆనంద్, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రసవత్తరంగా జడ్పీ

(మొదటి పేజీ తరువాయి)

ఈనెల 18న గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. జడ్పీ చైర్మన్ ఎన్నికకు 23న నోటిఫికేషన్ జారీచేసి 27న ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీచేసింది. దీనికి సంబంధించి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. కాగా, చైర్మన్ అభ్యర్థిగా వైసీపీ నుంచి బ్రహ్మంగారిమఠం జడ్పీటీసీ సభ్యుడు ముత్యాల రామగోవింద్ రెడ్డి పేరును ఆ పార్టీ అధ్యక్షుడు జగన్ ఇప్పటికే ఖరారు చేశారు. ఈ మేరకు గత ఏడాది ఆగస్టులో తాడేపల్లి వైసీపీ పార్టీ ఆఫీస్‌లో వైఎస్ జగన్ జిల్లా ముఖ్య నేతలతో కలిసి జడ్పీటీసీ లతో భేటీ అయ్యారు. ఈ సమావేశానికి ఒకరిద్దరు జడ్పీటీసీలు హాజరు కాలేదు. ఉమ్మడి జిల్లాలోని మొత్తం 50 జడ్పీటీసీ స్థానాలలో 48 మంది వైసీపీ వారే. అందులో అమర్‌నాథరెడ్డి చైర్మన్‌గా ఉంటూ రాజకీయ పరిణామాల నేపథ్యంలో జడ్పీటీసీకి, చైర్మన్ పదవులకు రాజీనామా చేయగా పులివెందుల జడ్పీటీసీ సభ్యుడు మరణించడంతో రెండు స్థానాలు ఖాళీగా ఉన్నాయి. సార్వత్రిక ఎన్నికలకు ముందు వైసీపీ జడ్పీటీసీ సభ్యుల్లో ఒకరు బీజేపీలో, ఐదుగురు టీడీపీలో చేరారు. దీంతో ప్రస్తుతం వైసీపీ బలం 42గా ఉంది. అయితే చైర్మన్ పదవికి మొదట్లో వైసీపీలో కొంత పోటీ నెలకొంది. ముగ్గురు జడ్పీటీసీలు ఈ పదవిని ఆశించారు. అదే క్రమంలో చాలా మంది జడ్పీటీసీలు టీడీపీలో చేరేందుకు ప్రయత్నిస్తున్నారన్న ప్రచారం సాగింది. దీంతో అధినేత జగన్ రంగంలోకి దిగి జడ్పీటీసీలతో నేరుగా సమావేశమై రామగోవింద్ రెడ్డిని చైర్మన్ అభ్యర్థిగా ప్రకటించారు. ఆ నేపథ్యంలో చాలా మంది జడ్పీటీసీలు తమ ఆర్థిక ఇబ్బందులను అధినేత ఎదుట ఏకరువు పెట్టారు. దీంతో జడ్పీటీసీలకు కొంత మొత్తాన్ని సర్దుబాటు చేయాలని నిర్ణయించి మొదటి విడతగా రూ.5లక్షలు అందజేసినట్లు జడ్పీ వర్గాల్లో పెద్ద ఎత్తున ప్రచారం సాగింది. ఎన్నిక ఎప్పుడు జరిగినా ఎంపిక బాధ్యతను కడప పార్లమెంటు సభ్యుడు వైయస్ అవినాష్ రెడ్డికి జగన్ అప్పగించారు. ప్రస్తుత పరిణామాల నేపథ్యంలో రామగోవింద్ రెడ్డి ఎన్నికకు మార్గం సుగమం కానుందని అందరూ భావించారు. జడ్పీ చైర్మన్ ఎన్నికపై కూటమి పార్టీల నేతలు పెద్దగా అసక్తి చూపలేదు. ప్రస్తుతం జడ్పీటీసీలుగా కొనసాగుతున్న వారిలో టీడీపీలో క్రియాశీలకంగా ఉండే వారు ఎవరు లేరు. దీంతో ప్రస్తుత చైర్మన్ ఎన్నిక గురించి టీడీపీ ఏమాత్రం ఆలోచించడం లేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే టీడీపీ సీనియర్ నేత పేరు తెరపైకి వచ్చింది. దీంతో జడ్పీ రాజకీయ అసక్తికరంగా మారుతుందని అందరూ భావించారు. ఆమేరకు జడ్పీటీసీలు కూడా టీడీపీలో చేరేందుకు ప్రయత్నించారు. కానీ టీడీపీ సీనియర్ నేత జడ్పీ చైర్మన్ పదవిపై పెద్దగా ఆసక్తి చూపలేదు. దానికి తోడు చైర్మన్‌గా ఎన్నికైనా గడువు మరో ఏడాది మాత్రమే. ఆమాత్రానికే పెద్ద ఎత్తున ఖర్చు చేసి జడ్పీటీసీలను తమవైపు తిప్పుకుని చైర్మన్‌గా ఎన్నికకావడం అవసరం లేదని టీడీపీ ముఖ్యనేతలు స్పష్టం చేస్తున్నారు. దీంతో జడ్పీ వ్యవహారంపై టీడీపీ పెద్దగా ఫోకస్ చేయలేదనే చెప్పాలి. ఈ క్రమంలో ఈనెల 27న జరిగే చైర్మన్ ఎన్నిక వైసీపీకి లాంఛనమేననే నిర్ణయానికి వచ్చారు.

**వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్న టీడీపీ..**

అయితే అనూహ్యంగా టీడీపీ నేతల కొత్త రాజకీయానికి తెరతీశారు. గత సార్వత్రిక ఎన్నికలకు ముందు కూటమి పార్టీల్లో చేరిన ఆరుగురు జడ్పీటీసీలు తమకు అందుబాటులో ఉన్నారు. మరి కొందరు టీడీపీలో చేరేందుకు అసక్తి చూపుతున్నారు. వారంతా ఆయా నియోజక వర్గాల ఎమ్మెల్యేలతో టచ్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. వారిని తమకు అనుకూలంగా మార్చుకునేందుకు టీడీపీ నేతలు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. తాము జడ్పీ చైర్మన్ గురించి ఏమాత్రం ఆలోచించడం లేదని పైకి చెబుతున్నా జడ్పీ చైర్మన్ ఎన్నిక వాయిదా పడేలా, కోరం మేరకు జడ్పీటీసీలు హాజరుకాకుండా పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. ఆమేరకు మంత్రి రాంప్రసాద్‌రెడ్డితో పాటు జిల్లా అధ్యక్షులు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి(వాసు)లు బాధ్యత తీసుకున్నట్లు టీడీపీ వర్గాలు చెబుతున్నారు. చైర్మన్ ఎన్నిక ఏకగ్రీవం కాకుండా అభ్యర్థిని పోటీలో నిలపాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. టీడీపీ ఎత్తులతో వైసీపీ నేతలు ఉలిక్కిపడుతున్నారు. తమ జడ్పీటీసీలను కాపాడుకునేందుకు ఈనెల 23,24న జడ్పీటీసీలతో క్యాంపు నిర్వహించాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ క్యాంపుకు ఎంత మంది వైసీపీ జడ్పీటీసీలు హాజరవుతారో అంతు చిక్కడం లేదు.

**అధినేత వద్దే తేల్చుకుంటాం..**

అయితే ఆగస్టులో అధినేత వైయస్ జగన్ వద్ద ఒప్పందం మేరకు తమకు చెల్లిస్తామన్న మొత్తాల పరిస్థితి ఏమిటని ప్రస్తుతం వైసీపీ జడ్పీటీసీలు ప్రశ్నిస్తున్నారు. ఆమొత్తం చెల్లిస్తేనే తాము సమావేశానికి హాజరవుతామని వారు స్పష్టం చేస్తున్నారు. ఈ వ్యవహారంపై శుక్రవారం కడపలో జడ్పీటీసీలు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. అధినేత వద్దనే మరోసారి తేల్చుకోవాలనే అందరూ ఏకాభిప్రాయంతో నిర్ణయానికి వచ్చారు. కాగా శుక్రవారం కడపలో జడ్పీటీసీలతో ఏర్పాటు చేసిన ఎంపీ అవినాష్‌రెడ్డి సమావేశం రద్దయింది. అదేవిధంగా ఈనెల 23న పులివెందులకు వస్తారని భావించిన వైయస్ జగన్ పర్యటన ఖరారు కాలేదని తెలుస్తోంది. దీంతో వైసీపీ జడ్పీటీల్లో అయోమయం కొనసాగుతోంది.

## జగన్మోహన్ రెడ్డిని కలిసిన మాజీ ప్రభుత్వ సలహాదారులు



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** విజయవాడలోని తాడేపల్లిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం పార్టీ అధ్యక్షులు మరియు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి కలవడం జరిగింది. తాను అమెరికా లోని పది రాష్ట్రాలలో పర్యటించి అక్కడ ఉన్న తెలుగు ఎన్నారైలు వైఎస్ఆర్సిపి అభిమానులతో సమావేశమై వారితో చర్చించిన విషయాలను నాగార్జున రెడ్డి పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు.

## ఉచిత కుట్టుమిషన్‌ల శిక్షణ కోసం దరఖాస్తు చేసుకోండి



**అట్లూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం స్వయం ఉపాధిని ప్రోత్సహించేందుకు ఆదరణ పథకం కింద మహిళలకు ఉచిత కుట్టుమిషన్ల పంపిణీ టైలరింగ్ నేర్చుకోవడం కోసం శిక్షణ అందిస్తోందని శుక్రవారం అట్లూరు మండల ఎంపీడీవో భాస్కర్ బాబు పత్రికా ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అట్లూరు మండలంలోని బీసీ, ఈ బీసీ కాపు, కమ్మ ఆర్య, వైశ్య,క్షత్రియ, రెడ్డి, బ్రాహ్మణ కులాల వారికి ఆయా కార్పొరేషన్ల కింద అర్హులైన మహిళలు ఏపీఓబిఎంఎంఎస్ ఆన్లైన్ సైట్ ద్వారా అప్లై చేసుకోవాలని కోరారు 18- 50 సంవత్సరాల వయస్సు గలవారు అర్హులని ఆధార్ కార్డు, రేషన్ కార్డు ఆదాయ,కుల ధ్రువీకరణ పత్రం కలిగి ఉండాలన్నారు కుటుంబంలో ఒకరు మాత్రమే అర్హులని తెలిపారు.

## డాక్టర్ చందన్ కుమార్‌కు ఘన సన్మానం



**అట్లూరు, మేజర్‌న్యూస్:** ఎపీ వీఆర్ఏ వెల్ఫేర్ అండ్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లిపోగు నాగేశం ఇటీవల కాలంలో తీవ్ర అనారోగ్యం తో తిరుపతిలోని రష్ హాస్పిటల్ లో చేరిన ఆయనకు మెరుగైన వైద్యం అందించిన తర్వాత సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకొని శుక్రవారం శస్త్ర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ ఎస్.చందన్ కుమార్ ను తిరుపతిలోని రష్ హాస్పిటల్ లో ఆయనను రాష్ట్ర విఆర్ఏ వెల్ఫేర్ అండ్ సర్వీస్ అసోసియేషన్ తరుపున మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పిపూలమాలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా వీఆర్ఏల రాష్ట్ర అధ్యక్షుడు నల్లిపోగు నాగేశం మాట్లాడుతూ రాయలసీమలో ఎంతో పేరు ప్రఖ్యాతలు తెచ్చుకున్న హాస్పిటల్ రష్ అని హాస్పిటల్లో ఎంతోమందికి పునర్జన్మను ప్రసాదిస్తున్నారని తెలిపారు ఇటీవల కాలంలో అనారోగ్య బారిన పడిన నాకు డాక్టర్ చందన్ కుమార్ అందించిన వైద్యం తోనే ఇవాళ నేను ఇలా ఉన్నానని తెలిపారు అనంతరం హాస్పిటల్స్ సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో వీఆర్ఏ రాష్ట్ర కార్యదర్శి కొమిటి గుంట శ్రీహరి తిరుపతి జిల్లా, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోడ సురేష్, నెల్లూరు జిల్లా పల్లం రామ్మూర్తి చిత్తూరు జిల్లా తదితరులు పాల్గొన్నారు

## ప్రశాంతంగా గంగమ్మ దేవరను జరుపుకోవాలి

**కమలాపురం సిఐ రోషన్**



**వల్లూరు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని కొప్పోలు గ్రామంలో నిర్వహించుకునే గ్రామ దేవత గంగమ్మ దేవర ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని కమలాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ రోషన్ ఆ గ్రామ ప్రజలకు సూచించారు. దేవర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయులు సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామన్నారు గ్రామ ప్రజలంతా కలిసి మెలిసి దేవర ఉత్సవాన్ని నిర్వహించుకోవాలన్నారు గంగమ్మ దేవర ఉత్స వాన్ని ఎలా నిర్వహించుకోవాలని దానిపై గ్రామ పెద్దలు యువతకు అవగాహన కల్పించారు.

## పోషణ్ భీ పడాయి భీ శిక్షణ కార్యక్రమం

**రెండవ రోజు కార్యక్రమంలో అంగన్వాడీలు..**



**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో పోషన్ భీ.. పడాయి భీ.. శిక్షణ కార్యక్రమం పెండ్లిమర్రి మండల పరిధిలోని నంది మండలం హైస్కూలు నందు అంగన్వాడి కార్యకర్తలకు 20వ తేదీ నుండి 22 తేదీ వరకు మూడు రోజులపాటు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో మొదటిరోజు ఆధార్ షీలా 3-6 సం పిల్లలు నవ చేతన 0-3 సంవత్సరాలు పిల్లల పోషణ, విద్య నేర్పించడం తెలియజేయడం జరిగినది. శిక్షణా కార్యక్రమంలో వెయ్యి రోజుల సంరక్షణ పోషణ లోహ పోషణ గురించి వివరించడం జరిగింది. మూడవరోజు దివ్యాంగ పిల్లలకు కోసం అంగన్వాడి ప్రోటోకాల్ సందర్శనలు, సంరక్షకులకు శిక్షణ గురించి చెప్పడం జరుగుతుంది. ఈ కార్యక్రమాలలో పెండ్లిమర్రి మండలంలోని సూపర్వైజర్లు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల 94వ వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలి

**ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డి.ఎం. ఓబులేసు యాదవ్**



**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** దేశ స్వాతంత్రం కోసం 23 సంవత్సరాల వయసులోనే బ్రిటిష్ పాలనకుల నిరంకుశ రాక్షస పాలనకు చరమగీతం పాడడానికి పోరాడిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లు ఓరి కొయ్యాలని చిరునవ్వుతో ముద్దాడిన అమరవీరుల వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డి. ఎం. ఓబులేసు యాదవ్ అన్నారు. సోనీయా నర్సింగ్ కళాశాలలో భగత్ సింగ్, రాజ్ గురు సుఖదేవ్ ల 94 వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ శివ, సీనియర్ పాత్రికేయులు ఈనాడు లోకేష్, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు బొజ్జ తిరుమలేస్, ఆర్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నవీన్ ఈ కార్యక్రమంలో విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

# డీడీఆర్ఎఫ్ఓ ధర్మరావుకు ఉత్తమ సేవా పురస్కారం..!!



**కడప, ప్రతినిధి- మేజర్‌న్యూస్ :** ఉగాది పురస్కారాలు - 2025 లో భాగంగా.. రాష్ట్ర పోలీసు, ఫైర్ సర్వీసు సేవా పతకాల్లో విశిష్ట సేవలు అందించినందులకు గాను వైఎస్ఆర్ కడప జిల్లా విఫత్తుల స్పందన, అగ్ని మాపక సేవల శాఖ అధికారి (డీఆర్ఎఫ్ఓ).ఐ. ధర్మారావు కు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ సేవా పురస్కారాన్ని ప్రకటించింది. కాగా.. 2023 సంవత్సరంలో కడప పట్టణంలోని మద్రాసు రోడ్డులో స్క్రాప్ ఓపెన్ యార్డులో జరిగిన అగ్ని ప్రమాద సమయంలో చాకచక్యంగా ఫైర్ ఫైటింగ్ ఆపరేషన్ నిర్వహించి.. యార్డుకు సమీపంలోని కార్ల షోరూమ్, అపార్టుమెంట్లను ప్రమాదానికి గురికాకుండా కాపాడినందుకు, అలాగే.. పులివెందుల ప్రాంతంలో ఎస్.ఎస్.ఎల్. ఫ్యాక్టరీలో సంభవించిన అగ్నిప్రమాద సమయాల్లో ఎంతో నైపుణ్యంతో వ్యవహరించి ఫ్యాక్టరీని, మిషనరీని నష్టపోకుండా కాపాడారు. 2025వ సంవత్సరంలో దాల్మియా సిమెంట్ ఫ్యాక్టరీలో ఆల్టర్నేటివ్ ఫ్యూయల్ గోడౌన్ లో జరిగిన అగ్ని ప్రమాదంలో ఏడు అగ్ని మపక వాహనాలను రంగంలోకిదించి ఫ్యాక్టరీలో ఎలాంటి నష్టాన్ని జరగకుండా ఫైర్ ఫైటింగ్ ఆపరేషన్ ను నిర్వహించారు. ఈ విధంగా ఐ. ధర్మారావు జిల్లాలో జరిగిన వివిధ అగ్ని ప్రమాద సంఘటనల్లో తన క్రింది స్థాయి అధికారులకు తగు సూచనలు ఇచ్చి.. కోట్లాది రూపాయల విలువైన ప్రజా ఆస్తులను, ప్రాణాలను కాపాడడంలో ఎంతో సహాయపడ్డారు. అంతేకాకుండా జిల్లాలో జరిగిన 71 రెస్క్యూ, ఎమర్జెన్సీ కాల్స్, 21 అత్యవసర కాల్స్ కు స్పందించి ఎంతో మంది విలువైన ప్రాణాలు కాపాడటంలో ధర్మారావు కీలక మైన పాత్ర పోషించారు. ఈయన జిల్లాకు వచ్చిన తర్వాత ఇండస్ట్రియల్ ట్రైనింగ్స్ ఏర్పాటు చేసి.. కార్మికులు, యాజమాన్యానికి ఫైర్ ఫైటింగ్ ఆపరేషన్స్ పై అవగాహన కల్పించి. ఫ్యాక్టరీల్లో అగ్ని ప్రమాదాలు జరగకుండా ఎంతో దోహదపడుతున్నారు. ఈ సందర్భంగా జిల్లా విఫత్తుల స్పందన, అగ్నిమాపక అధికారి ధర్మారావు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఉగాది పురస్కారాలకు తనను ఎంపిక చేయడం గర్వాంగా ఉందన్నారు. తన సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ సేవా పురస్కారం ఎంపికకు సహాయ సహకారాలు అందించిన జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్, జేసీ అదితి సింగ్ గారికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నామన్నారు. ఈ ఉత్తమ సేవా పురస్కారం తన ఉద్యోగ ధర్మాన్ని, బాధ్యతలను మరింత రెట్టింపు చేస్తోందన్నారు.

# సమర్థవంతమైన పౌర సేవలే.. "మిషన్ కర్మయోగి" లక్ష్యం..!!

**జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు**




**కడప, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** భారతీయ నైతికతలో సమర్థవంతమైన పౌర సేవను సృష్టించే లక్ష్యంతో, ప్రభుత్వ ఉద్యోగులు ఓర్పు, నేర్పుతో ఉద్యోగ విధులు నిర్వహించే లక్ష్యంతో "మిషన్ కర్మయోగి" ఆన్‌లైన్ అభ్యాస వేదికను ప్రభుత్వం అమలుచేస్తోందని.. జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సభాభవన్‌లో. ఆంధ్రప్రదేశ్ స్టేట్ డెవలప్‌మెంట్ ప్లానింగ్ సొసైటీ ఆధ్వర్యంలో.. భారత ప్రభుత్వం అమలు చేస్తున్న కర్మయోగి పోర్టల్" నిర్వహణపై అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు, సిబ్బందికి ఒకరోజు శిక్షణ, అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిఆర్వో విశ్వేశ్వర నాయుడు తోపాటు జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి హజరతయ్య హాజరై.. పోర్టల్ నిర్వహణపై పిపిటి ప్రెసెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిఆర్వో మాట్లాడుతూ మిషన్ కర్మయోగి - నేషనల్ ప్రోగ్రామ్ ఫర్ సివిల్ సర్వీసెస్ కెపాసిటీ బిల్డింగ్ సివిల్ సర్వీస్ అధికారులకు కర్మయోగి భారత్ పోర్టల్‌ను భారత ప్రభుత్వం అందిస్తుందన్నారు. మిషన్ కర్మయోగి న్యూ ఇండియా దార్శనికతకు అనుగుణంగా సరైన వైఖరి, నైపుణ్యాలు, జ్ఞానంతో కూడిన భవిష్యత్తు నిర్మాణం కోసం పౌర సేవను నిర్మించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆకాంక్షిస్తున్నాయన్నారు. అధికారుల భవిష్యత్తును పటిష్టం చేసి దిశగా.. నిరంతరం ఎప్పుడైనా-ఎక్కడైనా నేర్చుకునేలా బలమైన డిజిటల్ పర్యావరణ వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా పౌర సేవల సామర్థ్య నిర్మాణాత్మక వ్యూహంగా మార్చడమే లక్ష్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయన్నారు. కర్మయోగి భారత్ దార్శనికత, భారత పౌర సేవల సామర్థ్య నిర్మాణ దృశ్యాన్ని మార్చడం, తద్వారా అధికారులు భవిష్యత్తులో సిద్ధంగా ఉండటానికి, ఎప్పుడైనా-ఎక్కడైనా నిరంతర అభ్యాసాన్ని అనుమతించే బలమైన డిజిటల్ పర్యావరణ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. కర్మయోగి పోర్టల్‌ను. ప్రతి ఉద్యోగి, అధికారి.. లింక్ చేయబడిన మొబైల్ నంబర్‌ని ఉపయోగించి లాగిన్ చేసుకోవాలన్నారు. ఉద్యోహుల పాత్ర, విభాగం మరియు ఆసక్తుల ఆధారంగా కోర్సులను అన్వేషించి... ఇంటరాక్టివ్ మాడ్యూల్స్ ద్వారా శిక్షణ పొంది, సర్టిఫికేట్ పొందాలన్నారు. ఈ ఆన్‌లైన్ దార్శనిక ప్రక్రియను నిర్వహించడానికి.. ఆన్‌లైన్, ముఖాముఖి మరియు మిశ్రమ అభ్యాసాన్ని ప్రారంభించడం, సమయోచిత వేదికల ద్వారా చర్చలను సులభతరం చేయడం, కెరీర్ మార్గాలను నిర్వహించడం జరుగుతోందన్నారు. అందులో భాగంగా అధికారుల సామర్థ్యాలను విశ్వసనీయంగా అంచనా వేస్తూ వారి సామర్థ్య-ఆధారిత సామర్థ్య నిర్మాణ ప్రయాణంలో మార్గనిర్దేశం చేయడం ఈ మిషన్ లక్ష్యం అన్నారు. మిషన్ కర్మయోగి ప్రభుత్వం-పౌరుల మధ్య పరస్పర చర్యను పెంపొందించడం, అధికారులు పౌరులకు మరియు వ్యాపారానికి సహాయకులుగా మారడం, ప్రవర్తనా-కార్యాచరణ-డొమైన్ సామర్థ్యాల అభివృద్ధి ద్వారా జీవన సౌలభ్యం మరియు వ్యాపార సౌలభ్యానికి దారితీస్తుంది. అందువలన, మిషన్ కర్మయోగి పౌర సేవా సంస్కరణల కోసం పౌర-కేంద్రీకృత విధానాన్ని అవలంబిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ హరనాథ్, అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## బీసీ కులాల ఆదరణ ఫేస్ 3 పథకంపై అవగాహన సదస్సు : ఎంపీడీవో



**కలసపాడు మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని బిసి కులవృత్తులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఆదరణ త్రీ ఫేస్ పలకానికి సంబంధించి వివిధ కులాలకు శుక్రవారం కలసపాడు మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీడీవో మహబూబ్ బీ ఆధ్వర్యంలో ఆదరణ పేస్ త్రీ పథకంపై అవగాహన కలిగించి కల్పించారు సంబంధించిన నాయకులు కార్యకర్తలు ప్రజలతో సమావేశం నిర్వహించి ఆదరణ3 పై పొలంకషంగా విశ్లేషించి ప్రతి ఒక్కరు ఆదరణ పేస్3 పై అవగాహన కల్పించి ఈ పథకం ద్వారా బిసి ఉప కులాలన్నీ అభివృద్ధి పథంలో నడవాలని ప్రతి ఒక్కరు దీనిపై దృష్టి నిలిపి చేతివృత్తుల ద్వారా ఆదరణ ఫేస్ 3 ని సద్వినియోగ పరుచుకోవాలని ఎంపీడీవో మహబూబ్ బీ వివరించారు ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పంచాయతీ కార్యదర్శులు అధికారులు పాల్గొన్నారు.

## పది పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి



**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** పదవ తరగతి పరీక్షలు మార్చి-2025 కు సంబంధించి ఈరోజు అనగా 21-03-2025 వ తేది ఆంగ్లము (ఇంగ్లీష్) పరీక్ష కడప జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షల నిర్వహణ పకడ్బందీగా జరిగింది. జిల్లాలో 161 సెంటర్స్ లలో రెగ్యులర్ 27924 మందికి గాను 27786 మంది హాజరు అయ్యారు. 138 మంది గైర్హాజరు అయ్యారు. ప్రైవేట్ విద్యార్థులు 13 మందికి గాను 10 మంది హాజరు అయ్యారు. 3 మంది గైర్హాజరు అయ్యారు. 13 మంది ఫ్లైయింగ్ స్వాడ్ బృందాలు 90 సెంటర్స్ లను మరియు కడప నందు జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ యస్. షంషుద్దీన్ మూడు సెంటర్స్ పరిశీలించారు. ప్రశాంత వారతవరణంలో పరీక్షలు జరిగాయని జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ యస్.షంషుద్దీన్ తెలిపారు.

# సరికొత్త ఆవిష్కరణ దిశగా ఆలోచనలు సాగాలి

## వైవియు విసి ఆచార్య అల్లం శ్రీనివాసరావు



సరికొత్త ఆలోచనలతో ఆవిష్కరణల దిశగా విద్యార్థులు ముందుకు సాగాలని యోగివేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాస రావు అన్నారు. "కమ్యూనికేషన్ సిస్టమ్స్ ఇన్ బయాలజీపై సైన్స్ అకాడెమీస్ లెక్చర్ వర్క్‌షాప్ ముగింపు సభ శుక్రవారం సాయంత్రం నిర్వహిం చారు. ముఖ్య అతిథిగా హాజరైన వైవీయూ వీసీ ఆచార్య అల్లం శ్రీనివాసరావు మాట్లాడుతూ జాతీయ విద్యా విధానం ద్వారా విప్లవ కుమార్తెలకు ప్రభుత్వం తెరతీసిందని ఇకపై విద్యార్థులు కష్టపడడం మీద దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ కలలు కన్నా వికసిత్ భారత్ సహకారం కావాలంటే విలువైన పరిశోధనలు రావాలన్నారు. ప్రిన్సిపల్ ఎస్. రఘునాథరెడ్డి సభకు అధ్యక్షత వహించి మాట్లాడుతూ రెండు రోజుల వర్క్ షాప్ లో విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంచేలా అకాడమీల సైంటిస్టులు లెక్చర్స్ ఇచ్చారన్నారు. వర్క్ షాప్ కన్వీనర్ ప్రొ.ఎస్.రాజగోపాల్ ఆర్గనైజేషన్స్ ఆఫ్ థైలకాయిడ్ మెంబరేన్స్ అనే అంశంపై , ఆచార్య ఎస్ నరేష్‌బాబు రోల్ ఆఫ్ మైట్రో కాండ్రియా ఇన్ సెల్యులర్ కమ్యునికేషన్స్ అనే అంశంపై మాట్లాడారు. ఆచార్య డాక్టర్ దయానంద్ మూన్ లైటింగ్ యాక్టివిటీ ఆఫ్ బాక్టీరియల్ ఎంజైమ్స్- ద స్టోరీ ఆఫ్ పాస్ఫోట్రైస్టేసెస్ అనే అంశంపై ఉపన్యసించారు. ఆచార్య ఎ.ఎస్.రాఘవేంద్ర నోబుల్ ప్రైజ్ ఇన్ బయాలజి:బేసిక్ రీసెర్చ్ టు అప్లికేషన్స్ అనే అంశంపై మాట్లాడుతూ విద్యార్థులకు శాస్త్రీయ అవగాహన కల్పించారు. ఇండియన్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ (బెంగళూరు), ఇండియన్ నేషనల్ సైన్స్ అకాడమీ (న్యూఢిల్లీ), నేషనల్ అకాడమీ ఆఫ్ సైన్సెస్, ఇండియా (ప్రయాగ్‌రాజ్) పరిశోధక సంస్థలు వైవియు విద్యార్థులకు భవిష్యత్తులోనూ సహకారం అందించాలని వర్క్ షాప్ సమన్వయకర్త ఆచార్య వి రామకృష్ణ కోరారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ కే రియాజున్నిసా అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ మాదక్క,డా.మాధవరెడ్డి, డాక్టర్ దాక్షాయిని, డాక్టర్ టి చంద్రశేఖర్, ఆచార్య ఏ. చంద్రశేఖర్, డాక్టర్ మునికుమారి, బయోటెక్నాలజీ అండ్ బయో ఇన్ఫర్మేటిక్స్, ఎన్విరాన్మెంటల్ సైన్స్, ఫుడ్ టెక్నాలజీ , ఎర్త్ సైన్స్ పరిశోధకులు విద్యార్థులు స్కాలర్లు అధ్యాపకులు పాల్గొన్నారు.

# శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి శాశ్వత కళ్యాణానికి హైదరాబాద్ వాస్తవ్యులు రూ. లక్ష విరాళం



బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ భూత భవిష్యత్తు వర్తమాన కాలజ్ఞానాన్ని ముందుగానే ప్రపంచానికి తెలియజేసిన జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి మఠన్ ప్రాంగణంలో జరుగు గోవింద మాంబ సమేత శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వారి మాస కల్యాణ మహొత్స వాలకు తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ వాస్తవ్యులు నల్లపాటి. వినగా వెంకట శరత్చంద్ర ధర్మపత్ని అరుణ కుమారి భాద్ర పద శుద్ధ ద్వాదశి రోజున స్వామివారి మాసకల్యాణానికి రూ. 10001లు ఇవ్వడం జరిగినదని. శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి తెలిపారు. ఈ సందర్భంగా ఫిట్ పర్సన్ మాట్లాడుతూ శాశ్వత కళ్యాణ మహొత్సవంలో ఎవరైనా భక్తులు విరాళం చెల్లించవలసిన వారు బ్యాంకు ద్వారా గాని లేదా నేరుగా మఠన్ కార్యాలయం వద్ద గాని విరాళం చెల్లించి తగు రసీదు పొందగలరని కోరారు. ఇలాంటి అద్భుతమైన అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకొని శ్రీ గోవిందమాంబ సమేత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి కృపకు పాత్రులు కాగలరని ఆయన కోరారు.

# మూల్యాంకన కేంద్రంలో వసతులు కల్పించాలి

## డీఈఓకు యుటిఎఫ్ జిల్లా శాఖ వినతి

కడప సిటీ మేజర్ న్యూస్ వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఏప్రిల్ 3 వ తేదీ నుండి కడప మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్ మెయిన్ నందు జరగనున్న పదవ తరగతి మూల్యంకన కేంద్రంలో వసతులు కల్పించా లని యుటిఎఫ్ జిల్లా శాఖ విద్యాశాఖాధికారి షంషుద్దీన్ కు విజ్ఞప్తి చేసింది. శు క్రవారం సాయంత్రం కడపలోని జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో డీఈవో షంషుద్దీన్‌ను కలిసి యుటిఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు మాట్లాడుతూ వేసవి తీవ్రత ఎక్కువగా ఉన్నందున మూల్యాంకన కేంద్రంలో చలువ పందిర్లు, కూలర్లు, ఫ్యాన్లు తగినన్ని ఏర్పాటు చేయాలని కోరారు. మంచినీటి వసతితోపాటు, మజ్జిగను కూడా అందజేయాలని విజ్ఞప్తి చేశారు. వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉన్నందున ఆరోగ్య సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు. మూల్యాంకన విధులకు 58 సంవత్సరాల వయస్సు పైబడిన ఉపాధ్యాయులను, దీర్ఘకాలిక జబ్బులతో బాధపడుతున్న వారిని, వికలాంగులను, చంటి బిడ్డల తల్లులకు మినహాయింపు ఇవ్వాలని కోరారు. అలాగే మూల్యాంకన విధులలో పాల్గొనుటకు ఆసక్తి ఉన్న వారి వివరాలను గూగుల్ ఫారమ్ ద్వారా సేకరించి విధులు కేటాయించాలన్నారు. మూల్యాంకన విధులు నిర్వహించిన వారికి జాప్యం లేకుండా పారితోషికాన్ని చెల్లించేందుకు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. యుటిఎఫ్ వినతి మేరకు డీఈఓ షంషుద్దీన్ మాట్లాడుతూ మూల్యాంకన కేంద్రంలో వసతి సౌకర్యాలను కల్పించడంలో



రాజీపడబోమన్నారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని తగు జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు. మూల్యాంకన విధుల పారితోషికాన్ని వెంటనే చెల్లించేందుకు తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ట్రెజరర్ కె.నరసింహారావు, జిల్లా కార్యదర్శి సి.వి.రమణ, జిల్లా కార్యవర్గ సభ్యులు జి.గోపీనాథ్, వీరనారాయణ, సుబ్బారావు, అనిల్ కుమార్, రామకేశవ, జమాల్ బాషా, ప్రకాష్ బాబు, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాల రహిత సమాజానికి అంబాసిడర్ కావాలి

## ఎక్సైజ్ సీఐ సీతారామరెడ్డి




బద్వేల్ మేజర్ న్యూస్ యువత మత్తు పదార్థాల రహిత సమాజానికి అంబాసిడర్ కావాలి ఎక్స్చేంజ్ సీఐ సీతారాం రెడ్డి స్థానికపట్టణం లోని చైతన్య డిగ్రీ కళాశాల లో ఈ శుక్రవారం ఎన్ ఎస్ ఎస్ యూనిట్ అధ్వర్యంలో మాదక ద్రవ్యాలు తో కలిగే దుష్పరిణామాలు గురించి డిగ్రీ విద్యార్థులకి అవగాహన కార్యక్రమము నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బద్వేల్ పట్టణ సి.ఐ రాజగోపాల్ ఎక్సైజ్ శాఖ సి.ఐ శ్రీ సీతారామి రెడ్డి ,ఎస్సై గౌస్ బాషా కళాశాల కరెస్పాండంట్ మన్యం గౌతంకుమార్ రెడ్డి ప్రిన్సిపాల్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం.నరసింహులు కే.గౌరీశంకర్ యూనిట్ అధ్వర్యంలో మాదక ద్రవ్యాలుతో కలిగే దుష్పరిణామాలు గురించి డిగ్రీ విద్యార్థులకి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. యువత మత్తు పదార్థాల కు బానిసలు అవుతున్నారని, వారి ఉజ్వల భవిషత్తును నాశనంచేసుకుంటున్నా రని వారి సందర్భంగా పిల్లల భవిష్యత్తు కోసం వారి తల్లిదండ్రులు ఎన్నో ఇబ్బందులకు గురైన వారిని ఉన్నత చదువులు చదివించేందుకు హార్దిక భారమై నప్పటికీ వారి ఉజ్వల భవిష్యత్తు కోసమే మంచి కళాశాలలో చదువుకున్న మత్తు పదార్థాలు వ్యసనానికి గురైతే మీ ఉజ్వల భవిష్యత్తు అంధకారంలోకి నెట్టుతుం దని వారు తెలిపారు. యువత దేశాభివృద్ధికి దిక్సూచిగా ఉండాలన్నారు. మత్తుపదార్థాల రహిత సమాజానికి కృషి చెయ్యాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమము అనంతరము ఎన్ఎస్ఎస్ విద్యార్థులు కళాశాల అధ్యాపకులు సిబ్బంది పోలీస్ ఎక్సైజ్ శాఖసిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.




# నిరుపేద మహిళకు అంత్యక్రియలు

## పాడే మోసిన ఎస్ఐ ప్రతాపరెడ్డి



కమలాపురం మేజర్ న్యూస్ నగర పంచాయతిలోని పైడిమాల కాలనీకి చెందిన నిరుపేద మల్లేశ్వరి గురువారం అనారోగ్యంతో మృతి చెందింది కమలాపురం ఎస్ఐ ప్రతాపరెడ్డి మృతురాలిపాడేమెసి అంతక్రియలో పాల్గొని మానవత్వాన్ని చాటుకున్నారు విషయం తెలుసుకున్న స్థానికులు ఎస్ఐని అభినందనలతో ముంచెత్తారు ఎస్ఐ ద్వారా సమాచారం తెలుసుకున్న అభి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ విజయబాబు అక్కడికి వెళ్లి మృతురాలి సాంప్రదాయ ప్రకారం అంత్యక్రియలు నిర్వహించారు, ఈ సందర్భంగా ఎస్ఐ ప్రతాపరెడ్డి మాట్లాడుతూ అభి చారిటబుల్ ట్రస్టు ద్వారా పేద మహిళ అంత్యక్రియలలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నాను అని అన్నారు, నిరు పేద మృతురాలికి భర్త చెప్పలయ్య ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు, ఈ అంత్యక్రియలల్లో అభి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఎన్ విజయబాబు, సభ్యులు ముదిరాజ్ రాము జెసిబి సుధాకర్ ధర్మారెడ్డి పాల్గొన్నారు.

# మంజునాథ ప్రొడక్షన్స్ టు రిచ్ కిడ్ చిత్రం షూటింగ్ ప్రారంభం

## సినిమాకు క్లాప్ కొట్టిన వైయస్ వెంకటరెడ్డి




లింగాల మేజర్ న్యూస్ లింగాల మండలం చిన్న కుడాల గ్రామంలో మంజునాథ ప్రొడక్షన్స్ టు ఆధ్వర్యంలో ప్రొడ్యూసర్ మంజునాథ రెడ్డి, డైరెక్టర్ షఫీ,అనిల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిచ్ కిడ్ తెలుగుసినిమాకు శుక్రవారం వైయస్ వెంకటరెడ్డి క్లాప్ కొట్టి సినిమాను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలోని శివాలయంలో ప్రత్యేకపూజలు మురళిస్వామి ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ సందర్భంగా ప్రొడ్యూసర్ మంజునాథరెడ్డి మాట్లాడుతూ గతంలో మా ఊరు సినిమా తీయడం జరిగిందన్నారు. మంజునాథ ప్రొడక్షన్స్ టు ఆధ్వర్యంలో రిచ్ కిడ్ చిత్రాన్ని నిర్మించడం జరుగుతుందన్నారు. నాలుగు రోజులపాటు చిన్న కుడాలగ్రామంలో ఈ చిత్రం నిర్మించడం జరుగుతుందన్నారు. మూడు రోజుల పాటు లింగాల మండలం తాతిరెడ్డి పల్లె గ్రామంలో ఈ చిత్రాన్ని నిర్మించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పులివెందుల పట్టణ అధ్య క్షుడు అనిల్ కుమార్ రెడ్డి, రైతుబిడ్డ హరి, మాచిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, మురళి రామ లక్ష్మయ్య రాఘవేంద్రారెడ్డి, పఠాన్, హరికుమార్, భాష పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలాల్లో నిర్మించిన ఇళ్ల క్రమబద్ధీకరణ కొరకు అధికారులు సర్వే

## బద్వేల్ డివిజనల్ అధికారి చంద్రమోహన్




బద్వేల్ మేజర్ న్యూస్ ప్రభుత్వ స్థలాలలో అనధికారికంగా ఎలాంటి అనుమతులు లేని ఇలానిర్మాణం చేపట్టిన వారికి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు వారికిశాశ్వత ఇళ్ల క్రమబద్ధీకరణ పథకం, 2025 ద్వారా క్రమబద్ధీకరణ చేసేందుకు డివిజనల్ అధికారి చంద్రమోహన్ అధ్యక్షతన గురువారం సాయంత్రం బద్వేల్ రెవిన్యూ డివిజనల్ ఆఫీసు నందు బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలో అన్యాక్రాంతం కాబడిన ప్రభుత్వ స్థలాల్లో నిర్మించిన ఇళ్ల క్రమబద్ధీకరణ పథకం, 2025 పైన అధికారులతోసమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సదరు తెలుపబడిన ఇళ్ల క్రమబద్ధీకరణకు 23 టీంలు ఏర్పాటు చేసి సర్వే నిర్వహిస్తామని అర్హులైన లబ్ధిదారునికి క్రమబద్ధీకరణ వివాదాలు ఉన్న నిర్మాణాలకు క్రమబద్ధీకరణ క్రమబద్ధీకరణ ఇళ్ళ నిర్మాణాలను పరిశీలించేందుకు బద్వేల్ మునిసిపల్ కమీషనర్, గోపవరం బద్వేల్ తహాశీల్దార్‌లను సూపర్వైజింగ్ ఆఫీసర్లుగా నియమించడం జరిగింది. వీరి కింద 23 టీములుగా విభజించి సర్వే నిర్వహించి వారికి ఇళ్ల క్రమబద్ధీకరణ పథకం, 2025ను అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమీక్ష సమావేశానికి బద్వేల్ మునిసిపల్ కమీషనర్ నరసింహారెడ్డి రెడ్డి, బద్వేల్ తహసీల్దార్ ఉదయ భాస్కర్ రాజు, గోపవరం సత్యమూర్తి,బద్వేల్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సతీష్

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## ఎంపిడిఓ కిరణ్ మోహన్ రావు



చెన్నూరు మేజర్ న్యూస్ : ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపిడిఓ కిరణ్ మోహన్ రావు అన్నారు.చెన్నూరు మేజర్ గ్రామ పంచాయతీలో ఇంటి ఇంటికి చెత్త సేకరణలో భాగంగా పంచాయతీ కార్యదర్శి రామ సుబ్బారెడ్డితో కలిసి తడి పొడి చెత్త సేకరణను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇళ్ళ ముందు ఉన్న చెత్తా చెదారాన్ని తొలగించి పరిసరాల పరిశుభ్రత పాటించినట్లయితే ఎటువంటి అనారోగ్యలకు గురికాకుండా ఉంటారన్నారు. అంతేకాకుండా ఇంటి ముందు మురికి నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు.పారిశుద్ధంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు.ఇంటింటికి వెళ్లి తడి చెత్త పొడి చెత్త సేకరణ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం చెన్నూరులోని వర్మీ కంపోస్టు ఎరువుల కేంద్రాన్ని పరిశీలించారు.త్రాగునీటి సమస్య ఏమైనా ఉందా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు.అలాగే ఉపాధి కూలీలు చేస్తున్న పనులను పరిశీలించారు.అంతేకాకుండా పది పరీక్ష కేంద్రాలను పరిశీలించారు.ఈ కార్యక్రమాలలో ఈఓపిఆర్డి సురేష్ బాబు,పంచాయతీ కార్యదర్శులు రామసుబ్బారెడ్డి,హరిత రాయబారులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసేందుకు యువత ముందుకు రావాలి డాక్టర్ భార్గవ్

పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ పులివెందుల పట్టణం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని రక్తనిధి కేంద్రంలో శుక్రవారం ఇంపాక్ట్ ఫౌండర్ డాక్టర్ గంప నాగేశ్వరరావు జన్మదినం సందర్భంగా ఇంపాక్ట్ విషెడోమ్ క్లబ్ బృందం స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు ఆధ్వర్యంలో రక్తదాన శిబిర కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రక్తనిధి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ భార్గవ్ మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి రక్తం దానం చేయాలని ఉద్దేశంతో యువకులు వచ్చి రక్తదానం చేసిన యువకులను ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ విషెడోమ్ క్లబ్ ట్రైనర్ రమేష్, స్నేహిత అమృత హస్తం సేవాసమితి పట్టణ అధ్యక్షులు మహమ్మద్ రఫీ, నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్ హరీష్, రక్తనిధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

చెన్నూరు మేజర్ న్యూస్: కడపలోని 220 కేవీ సబ్ స్టేషన్లలో విద్యుత్ ప్రసారానికి మరమ్మతులు చేయవలసిన ఉన్నందున చెన్నూరు మండలంలోని సబ్ స్టేషన్‌ల పరిధిలోని గ్రామాల్లో శనివారం సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్తు ఏఈ రామలింగారెడ్డి శుక్రవారం తెలిపారు.ఉదయం 6 గం నుంచి 8 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు చెప్పారు.వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

# రంజాన్ సందర్భంగా దివ్యాంగులకు దుస్తుల వితరణ




పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ రంజాన్ పవిత్రమాసంలో ఉపవాసాల ద్వారా పేదలు, అనాధలు, వికలాంగుల ఆకలిబాధలు తెలుస్తాయని, అలాగే రంజాన్ మాసంలో ప్రతి ముస్లిం తాను సంపాదించిన మొత్తంలో కొంతభాగాన్ని దేవుని పేరు మీద నిరుపేదలకు, అభాగ్యులకు కేటాయించి అందజేసే ఫిత్రా, జకాత్ తదితర సేవాకార్యక్రమాలు సమాజం లో అత్యంత వెనుకబడ్డవర్గాలకు చేయూతనందిం చేందుకు తోడ్పడతాయని వికలాంగుల నెట్వర్క్ అధ్యక్షులు రఘునాథ రెడ్డి పేర్కొన్నారు. రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకొని పట్టణంలోని ముద్ద నూరు రోడ్డులోగల వికలాంగుల కమ్యూనిటీ భవనంలో ఎస్బిఎస్ హెూమ్ నీడ్స్ యజమాని మహమ్మద్ అలీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో వారి కుమారుడు మహమ్మద్ తౌఫిక్ ఆలీ చేతుల మీదుగా దివ్యాంగులకు నూతన దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్బిఎస్ మహమ్మద్ అలీ సేవాస్ఫూర్తిని పలువురు అభినందించారు. కార్యక్రమంలో వికలాంగుల నెట్వర్క్ అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, తౌఫిక్ ఆలీ, రేవంత్, వికలాంగుల సంఘ సభ్యులు గంగయ్య, మహమ్మద్ వలి, భాషా, పఠాన్ హుసేన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు కలసపాడు మండల సర్వసభ్య సమావేశం



కలసపాడు మేజర్ న్యూస్: కలసపాడు మండలం పరిషత్ కార్యాలయం నందు నేడు శనివారం ఉదయం 10.30 గంటలకు మండల సర్వసభ్య సమావేశం ఏర్పాటుచేయడమైనదనీ మండల అభివృద్ధి అధికారి మహ బూబ్ బీ తెలిపారు. ఈ సమావేశం మండల పరిషత్ సభభావనం నందు కలసపాడు మండలాధ్యక్షులు బోధన బోయిన నిర్మలాదేవిగారి అధ్యక్షతన జరుగు ను,కాబట్టి మండల సర్వసభ్య సమావేశంనకు మండలము లోని ప్రభుత్వ అధికారులు మరియు 13 గ్రామ పంచయాతీ ల కార్యదర్శులు ప్రజా ప్రతినిధులు 13 గ్రామ పంచాయతీల ఎంపీటీసీ లు సర్పంచులు కోఆప్షన్ మేంబర్ , అన్ని శాఖలకు సంబందించిన అధికారులు తమశాఖకు సంబందించిన వివరాలు రికార్ధులతో తప్పక హాజరు కావలసినదిగా మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి మహబూబ్ బీ కోరడమైనది.

# నేటి నుంచి సిపిఎం ప్రజా చైతన్య యాత్రలు



కడప సిటీ మేజర్ వ్యూస్ కడప నగరంలో ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు కోసం 22 నుంచి సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్రలో నిర్వహిస్తున్నట్లు నగర కార్యదర్శి ఏ.రామ్మోహన్ తెలిపారు. శుక్రవారం పార్టీ నగర కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు కోసం ప్రజా చైతన్య యాత్రలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అధికారంలోకి వచ్చి 9 నెలలు అవుతున్న ఇంతవరకు సూపర్ సిక్స్ హామీలు పూర్తిస్థాయిలో అమలు కాలేదని అన్నారు. కడప నగరంలో సచివాలయ వ్యవస్థ ఉన్నా కూడా పేదల కాలనీలలో మురికివాడలో సమస్యలు తీవ్రంగా ఉన్నాయని ముఖ్యంగా రోడ్లు డ్రైనేజీ సమస్యలుతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. ప్రజా చైతన్య యాత్రలో ప్రజా సమస్యలను తెలుసుకొని రానున్న కాలంలో దశలవారీగా ఆందోళన పోరాటాలకు శ్రీకారం చుడతామని ఆయన అన్నారు. సమావేశంలో నగర కమిటీ సభ్యులు బి దస్తగిరి రెడ్డి కుమార్ స్వామి రెడ్డి జమీల వెంకటేశ్వర్లు కామేశ్వరమ్మ నాయకులు వెంకటసుబ్బయ్య విజయ్ శివరాం నరసింహా సరిత పాల్గొన్నారు

# నేటి తరానికి ఆదర్శప్రాయుడు కమ్యూనిస్టు తిరుపతిరెడ్డి : సిపిఐ

పోరుమామిళ్ల మేజర్ న్యూస్ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బద్వేల్ ప్రాంత ఉద్యమ నిర్మాత లో ఒక్కరైనా కామ్రేడ్ కల్లూరు తిరుపతి రెడ్డి 10 వ వర్ధంతి సందర్భంగా ఆయన స్వగ్రామమైన పోరుమామిళ్ల మండలం రాజసాహెబ్ పేట లో నిర్మించిన స్తూపం వద్ద సిపిఐ ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్, మండల కార్యదర్శి రవికుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో రైతు ఉద్యమ నాయకుడిగా, నిరంతరం పార్టీ కోసం పనిచేసిన వ్యక్తిగా, బద్వేల్ నియోజకవర్గం లో పార్టీ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారని తెలిపారు. అలాగే తెలుగు గంగా ప్రాజెక్టు, కోసం, ఈ ప్రాంత రైతాంగ సమస్యల పరిష్కారం కోసం రైతుల కోసం భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వ్యక్తి, పార్టీ కట్టుబాట్లకు చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి కార్మికునికి కలుపుకొని ఐకమత్యంగా పార్టీ కోసం అహర్నిశలు పనిచేసి, రైతు ఉద్యమంలో జిల్లా స్థాయిలో రైతాంగ సమస్యల పైన అలుపెరుగని పోరాటం చేసిన వ్యక్తి గా పేరుపొందిన కామ్రేడ్ కల్లూరు తిరుపతి రెడ్డి అన్నారు. ఆయన పేరుతో పేదలతో కూడిన పురాణాల పట్టణంలో తిరుపతి రెడ్డి కాలనీ ఏర్పాటు చేసుకొని 11 సంవత్సరాల నుండి ఇంటి



పట్టాల కోసం పోరాటం కూడా చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యవర్గ సభ్యులు కోడూరు కేశవ, ఇమ్మానుయేలు,, జాకోబ్ ,సనమల చెన్నయ్య, కలసపాడు మండల కార్యదర్శి సునీల్, బి కోడూరు మండల కార్యదర్శి ప్రసాద్,, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు పిరయ్య ఆర్ఎంపీ డాక్టర్ ప్రసాద్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెగా రక్తదాన శిబిరం విజయవంతం: డివైఎఫ్ఐ




జమ్మలమడుగు మేజర్ న్యూస్: స్వాతంత్ర సమరయోధులు భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ లా వర్ధంతి పురస్కరించుకొని జమ్మలమడుగులో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వాసుపత్రిలో మెగా రక్తదానం శిబిరం విజయవంతం అయిందని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ తెలిపారు. ఈ మెగా రక్తదాన శిబిరానికి మాజీ ఎమ్మెల్సీ నారాయణ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ నారాయణ రెడ్డి మాట్లాడుతూ యువత రక్తదానం చేయడంలో ముందుకు రావడం సంతోషించదగ్గ విషయం అన్నారు. ఆపద సమయంలో ఇటువంటి రక్తదాన శిబిరాల ద్వారా రక్తం సరైన సమయంలో అంది వారి ప్రాణాపాయ పరిస్థితి నుండి తప్పించవచ్చని మరోకరి ప్రాణం కపాడవచ్చని ఇటువంటి మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్న డివైఎఫ్ఐ యువజన సంఘం వారికి అభినందనలు తెలిపారు. జిల్లా కార్యదర్శి వీరణాల. శివకుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఎదిరించి దేశ స్వాతంత్రం కోసం వీరమరణం పొందిన భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవులు నేటి యువతకు ఆదర్శమూర్తులని వారి ఆశయ సాధనాల కోసం త్యాగాల స్ఫూర్తితో యువత హక్కుల కోసం పోరాడాలని డివైఎఫ్ఐ యువజన సంఘం పోరాటాలు ఆందోళన కాకుండా ఇటువంటి సేవా కార్యక్రమాలు రక్తదాన శిబిరాలు కూడా నిర్వహిస్తూ యువతని చైతన్యపరుస్తుందని ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని మరొకరికి ప్రాణదాతలుగా నిలవాలని అమరుల త్యాగాల స్ఫూర్తితో భవిష్యత్తులో కడప ఉక్కు కోసం పోరాటాలు సాగిస్తామని కడప ఉక్కు ఆంధ్రుల హక్కు అని నినదించారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ప్రసాద్ పట్టణ ఉపాధ్యక్షులు సుబాహన్, సహాయ కార్యదర్శి మహేష్ సభ్యులు నాగరాజు, జగన్, యువ బ్లడ్ డోనార్స్ ఆర్గనైజేషన్, సురేంద్ర చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మొదలగువారు పాల్గొన్నారు.

## పని భారం ఎక్కువవుతోంది.... కాస్త సడలించండి

### ఎంపీడీవోకు పంచాయతీ కార్యదర్శుల విన్నపం



పెండ్లిమర్రి, మేజర్ న్యూస్ మండలంలోని పంచాయతీ కార్యదర్శులు శుక్రవారంమండల అభివృద్ధి అధికారి జగన్మోహన్ రెడ్డికి ఓ వినతిపత్రం సమర్పించి దానిపై కాస్త ఆలోచించాలని, మాకున్న మానసిక ఒత్తిడిని తగ్గించాలని అందులో పేర్కొన్నారు. పిజిఆర్ఎస్ ఫీడ్ బ్యాక్ అన్నియు రెవెన్యూ సంబంధిత విషయాలు ఉన్నవని పంచాయతీ కార్యదర్శులమైన మేము పిజిఆర్ఎస్ ఫీడ్ బ్యాక్ కొరకు అర్జీదారు సంప్రదించగా ఆ సమస్యలు పరిష్కారం కావడం లేదని, వాటికి మేము ఎలాంటి అథారిటికేషన్ ఇవ్వమని నిరాకరిస్తున్నారని మరియు పంచాయతీ కార్యదర్శులను అవహేళనగా మాట్లాడుతున్నారని కావున మేము ఇతర శాఖలకు సంబంధించిన పిజిఆర్ ఎస్ ఫీడ్ బ్యాక్ ను దానికి సంబంధిత ఉద్యోగుల నుండి తీసు కోవాలని తమరిని కోరుతున్నామని, రెండవదైన జిఓఎస్డబ్ల్యూఎస్ .సంబంధించిన సర్వేలకు విఆర్ఓ, సర్వేయర్, ఏ.ఎన్ఎం. జే.ఎల్ఎం, అగ్రికల్చరల్ వారు వారి శాఖ నుండి మినహాయింపు తెచ్చుకున్నారని, సర్వేలు కూడా చేయలేదని పంచాయితీ కార్యదర్శులు సచివాలయ సిబ్బందికి నోటి ద్వారా వాట్సాప్ ద్వారా ప్రతిరోజు తెలియ పరుస్తున్నప్పటికీ వారి సమాధానం. మా పై డిపార్ట్మెంట్ వారు సర్వేలు చేయవద్దని చెప్పారని వస్తోంది.. సర్వేలను పూర్తిగా చేయకపోవడం వల్ల పెండ్లిమర్రి మండలంలో సర్వే పూర్తిగా వెనుకబడి ఉన్నదని సదరు విషయంపై మీరు సచివాలయ సిబ్బందితో వారానికి ఒకసారి రివ్యూ మీటింగ్ జరిపి వారికి తెలియ పరచాలని కోరారు. పంచాయతీరాజ్ శాఖ నుండి క్రింద తెలిపిన పనులు వాటి పనితీరు వల్ల మా మీద విపరీతమైన ఒత్తిడి ఉన్నదని, రోజు డోర్ టు డోర్ గార్బేజ్ కలెక్షన్ ఉదయం 6 గంటలకే గ్రామానికి వెళ్లి హరిత రాయ బారులతో చెత్త సేకరిస్తున్న ఫోటోలను నోట్ క్యం ద్వారా అడుగుతున్నారని ఈ పని మీద ఐవిఆర్ఎస్ ద్వారా విచారించి ప్రజల ద్వారా వచ్చిన సమాచా రాన్ని బట్టి పంచాయతీ కార్యదర్శుల పై చర్యలు తీసుకుంటున్నారని, పిఆర్.వన్ యాప్ ద్వారా రోజు వాటర్ క్వాలిటీ, డైలీ కలెక్షన్, వాటర్ ట్యాంక్ క్లీనింగ్ తదితర పనులు ప్రతిరోజు చేస్తున్నా మని, పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్ పనుల పైన హౌస్ టాక్స్ కలెక్షన్ నాన్ టాక్స్ కలెక్షన్, గ్రీన్ అంబాసిడర్ శాలరీస్ పిఆర్ఈజిపిటిసి. ఆన్లైన్ జి.పి.డి.బి. ఎంట్రీ అంటూ పగలు రాత్రి లేకుండా రోజు పని ఒత్తిడి పెడుతున్నారని, ఇది కాకుండా దీనికి అదనంగా ఇతర శాఖలకు సంబంధించిన పనులు మా మీద తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నాయనీ కాబట్టి తమరు వీటిపై పునరాలోచిం చగలరని, ఈ విషయాన్నిపై ఉన్నతాధికారుల దృష్టికి కూడా తమరు తెలియ పరచగలరని ఆశిస్తున్నామని దాదాపు 15 మంది సెక్రటరీలు తమ సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు.

## పోరుమామిళ్లలో 23న ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం

### మహిళలకు ప్రత్యేక వైద్య పరీక్షలు

పోరుమామిళ్ల మేజర్ న్యూస్ పోరుమామిళ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆదివారం ఉదయం తొమ్మిది గంటల నుండి మూడు గంటల వరకు మహిళలకు ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం స్వర్గీయ బైరెడ్డి సూర్యనారాయణ రెడ్డి సుశీలమ్మ ట్రస్ట్ వ్యవస్థాపకులు హైదరాబాద్ హైకోర్టు లాయర్ శ్రీ బైరెడ్డి లక్ష్మిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తుపాకుల శ్రీనివాసులు ,ల్యాబ్ రామ్మోహన్ రెడ్డి తెలియజేశారు. మహిళలకు అన్ని రకాల అనారోగ్య సమస్యలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడమే కాకుండా సంతానం లేని దంపతులకు ప్రత్యేక పరీక్షలు ,పెళ్లి అయిన మహిళలకు గర్భాశయ పరీక్షలు, సీనియర్ డాక్టర్లచే సలహాలు సూచనలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఉచిత వైద్యం నాణ్యమైన ఉచిత మందులతో పాటు ఉచిత స్పెర్మ్ పరీక్ష నిర్వహిస్తున్నట్లు వారు తెలియజేశారు. చెన్నై, పాండిచ్చేరి, రాయవేలూరు, నెల్లూరు, హైదరాబాదు మరియు పోరుమామిళ్ల ప్రముఖ డాక్టర్లు ఈ వైద్య శిబిరంలో పాల్గొంటున్నట్లు తెలిపారు. పేర్ల నమోదు చేసుకున్న వారికి మొదటగా ప్రాధాన్యత ఉంటుందని కనుక శ్రీ దుర్గా వాణి మహిళా సేవా సమితి సభ్యులు కలువ రామలక్ష్మి 7386 23 0697 , అంబవరం రత్నమ్మ 6304272751, తుపాకుల రాణి రత్నప్రభ 9492805446 నంబర్లను సంప్రదించి తమ తమ పేర్లను నమోదు చేసుకోవలసినదిగా వారు కోరారు.

## అంధుల ఆశ్రమానికి ఎస్ఎంఎస్ చేయూత




పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల పట్టణంలోని శ్రీనివాస హాల్ సమీపంలో ఉన్న వీరనారాయణస్వామి అంధుల ఆశ్రమానికి శుక్రవారం ఎస్ఎంఎస్ చేయూతను అందించింది. ఎస్ఎంఎస్ కంపెనీ ఆధ్వర్యంలో ఎస్ఎంఎస్ చీఫ్ విజిలెన్స్ అధికారి ఖలీల్ సౌదాగర్ ఆధ్వర్యంలో ఆశ్రమానికి మంచాలు బియ్యం ప్యాకెట్లు, దుప్పట్లు చీరలు,టీ షర్టు, ప్యాంట్లు వికలాంగులకు కావలసిన సామాగ్రి, ఆశ్రమంలో వృద్ధులు కూర్చునేందుకు బల్లలు, సుమారు రెండు లక్షల రూపాయల విలువ చేసే వస్తువులను ఆశ్రమానికి అందించడం జరిగింది. ఈ సందర్భంగా చీఫ్ విజిలెన్స్ అధికారి ఖలీల్ సౌధాగర్ మాట్లాడుతూ ప్రతి ఏడాది ఎస్ఎంఎస్ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమాలకు అనాధ ఆశ్రయ ఆశ్రమాలకు, ప్రభుత్వ పాఠశాలలు చదువుతున్న విద్యార్థులకు విద్యాసామాగ్రిని అందిస్తున్నామన్నారు. ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరూ సేవా దృక్పథం అలవర్చుకొని తమకు తోచిన విధంగా సహాయ సహకారాలు అందించాలన్నారు. సమాజంలో ఎంతోమంది వికలాంగులు వృద్ధులు కంటి చూపులేని మహిళలు కు తమ వంతు సహాయ సహకారాలు అందించాలన్నారు. ఇలాంటి కార్యక్రమాలకు ఎస్ఎంఎస్ కంపెనీ ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. కార్యక్రమంలో అర్బన్ సీఐ నరసింహులు, ఎస్ఎంఎస్ కంపెనీ జి ఎం హెచ్ ఆర్ నిషికాంత్ బోరే, నరేష్ నాగ పూ రే, డిప్యూటీ మేనేజర్ పవన్ కుమార్ రెడ్డి సీనియర్ ఎగ్జిక్యూటివ్ సురేష్ కుమార్ రెడ్డి, అంకాలమ్మ ఆలయ చైర్మన్ ప్రసాద్, సీనియర్ పాత్రికేయుడు రంగనాయకులు, ఆశ్రమం నిర్వాహకులు రామ్మోహన్ పాల్గొన్నారు

## ఆక్రమ మైనింగ్ తవ్వకాలపై చర్యలు తీసుకోవాలి



వేముల మేజర్ న్యూస్: వేముల మండలంలో గత కొన్ని నెలలుగా జరుగుతున్న ఆక్రమ మైనింగ్ తవ్వకాలపై దాడులు చేసి చర్యలు చేపట్టాలని పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ఛార్జ్ (సమన్వయ కర్త )మూలం రెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి వేముల మండల తహశీల్దార్ ఇందిరా రాణి నీ కోరారు. శుక్రవారం ఉదయం వేముల మండలంలోని స్థానిక వేములలో ఉన్న రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ ఇందిరా రాణిని పులివెందుల నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ఛార్జ్ (సమన్వయ కర్త )ధ్రువ కుమార్ రెడ్డి, వేముల మండల శాఖ అధ్యక్షుడు వెంకటేష్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు. అనంతరం వేముల మండలంలో కొన్ని నెలలుగా ఆక్రమ మైనింగ్ ఏదెచ్చగా జరుగుతుంది అని,అక్రమ మైనింగ్ ను ఆపాలనీ లిఖితపూర్వకంగా పిర్యాదు చేశారు. ఆక్రమ మైనింగ్ తవ్వకాలు వలన చాలా మంది కూలీల ప్రాణాలు గాలిలో కలిసి పోతున్నట్లు చెప్పారు. ప్రభుత్వ అనుమతితో ఉన్న వాటికి పనులు చేసుకోనే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. గత ప్రభుత్వ పాలనలో అర్హత లేని వారికి కూడ డికెటి భూములు ఇచ్చి పట్టాలు ఇచ్చారని వాటిని రద్దు చేయాలని కోరారు. అర్హత కలిగిన రైతుకు డికెటి పట్టాలను ఇవ్వాలని విన్నవించారు. అలాగే హౌసింగ్ సమస్యలు కూడ మండల వ్యాప్తంగా ఉన్నాయాని వాటిని కూడ పరిష్కారించి లబ్ధిదారులు ఇంటి నిర్మాణా పనులు చేసుకొనేందుకు అనుమతులు ఇవ్వాలని కోరారు. స్పందించిన తహశీల్దారు ఇందిర రాణి ప్రజలకు ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే డికెటి పట్టాలపై, అక్రమ మైనింగ్ తవ్వకాలపై కూడ చర్యలు తీసుకొనేందుకు కృషి చేస్తానని తెలిపారని చెప్పారు. తహశీల్దార్ ను కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేష్, కాంగ్రెస్ నేతలు ఉన్నారు.

## వల్లూరులో ప్రశాంతంగా పదవతరగతి పరీక్షలు




వల్లూరు మేజర్ న్యూస్ రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు శుక్రవారం వల్లూరు మండల పరిధిలో ప్రశాంతంగా జరిగాయి. శుక్రవారం జరిగిన ఇంగ్లీష్ పరీక్షకు వల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 99 మందికి గాను 99 మంది పరీక్షకు హాజరయ్యారు. గంగాయపల్లిలోని ఆదర్శ పాఠశాలలో 210 మంది విద్యార్థులకు గాను 210 మంది హాజరయ్యారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

# అత్యున్నత విద్యా సంస్థగా వైవీయూను తీర్చిదిద్దుతాం

## వైవియు నూతన ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు



**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ విద్యా విధానం- 2020 కచ్చితంగా అమలు చేసి విద్యా నైపుణ్యత ను అందించి ఉద్యోగాలు పొందే వారిగా కాకుండా ఇచ్చే వారిగా వైవియు విద్యార్థులను తయారు చేస్తామని యోగివేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు విశ్వాసం వ్యక్తం చేశారు. నెల్లూరు విక్రం సింహపురి విశ్వవిద్యాలయం ఉపకుల పతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు యోగివేమన విశ్వవిద్యాలయం ఇన్చార్జ్ వైస్ ఛాన్సిలర్‌గా శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఉప కులపతికి విశ్వవిద్యాలయం ఘన స్వాగతం పలికింది. విశ్వవిద్యాలయ కుల సచివులు ఆచార్య పుత్తా పద్మ, వై.వీ.యూ కళాశాల ప్రధాన ఆచార్యులు ప్రొఫెసర్ ఎస్. రఘునాథరెడ్డి, ప్రొద్దుటూరు వై.వీ.యూ వైఎస్సార్ ఇంజినీరింగ్ కళాశాల ప్రధాన ఆచార్యులు ప్రొఫెసర్ జయ రామిరెడ్డి, డీన్లు, బీ.వో.ఎస్. ఛైర్మన్లు, అన్ని శాఖల అధిపతులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, స్కాలర్లు విద్యార్థులు పుష్ప గుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు మాట్లాడుతూ విశ్వవిద్యాలయం తనకు పరిచయం ఉందని, అందరినీ కలుపు కొని తన ప్రయత్నాలను ముమ్మరం చేసి యోగివేమన విశ్వవిద్యాలయాన్ని అత్యున్నత స్థాయికి తీసుకు వెళ్లేలా విశ్వప్రయత్నాలు చేస్తానన్నారు. ఇక్కడంతా మారుమూల పల్లెల నుంచి వచ్చిన పేద విద్యార్థులు చదువుతున్నారని, వారి భవిష్యత్తును ఉజ్వలంగా తీర్చిదిద్దే బాధ్యత మనపై ఉందన్నారు. విద్యార్థుల చదువులతో పాటు నైపుణ్యత కు శిక్షణను ఇస్తామన్నారు. జాతీయ విద్యా విధానం అనుసరించి సిలబస్ మార్పులు తీసుకువచ్చి నైపుణ్యాధారిత విద్యతో జాబ్ లు ఇచ్చేవారిగా తీర్చిదిద్దాలనే ఆశయం ఉందన్నారు. విద్యతోపాటు పరిశోధనలవైపు ఎక్కువ శాతం మందిని వచ్చేలా ప్రేరణ నింపుతామన్నారు. ప్రస్తుతం అధ్యాపకులు, స్కాలర్లు రాసిన పరిశోధనా వ్యాసాలు జర్నల్స్ కే పరిమితం కాకుండా ప్రోడక్ట్ వెలుగులోకి తెచ్చి పేటెంట్ అందుకునేలా తయారు కావాలన్నారు. స్వాతంత్ర్య సమరయోధులు, కవులకు, రాజకీయ ఉద్దండు లకు పురిటిగడ్డ అయిన, సీమ గర్వించదగ్గ యోగి వేమన విశ్వ విద్యాలయానికి ఉపకులపతిగా తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర ప్రభుత్వానికి నూతన ఉప కులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు ధన్యవాదాలు తెలిపారు.

**పాలక మండలి సభ్యులతో వీ.సీ. భేటి**

వైవీయూ. వీసీ విశ్వవిద్యాలయ పాలకమండలి సభ్యులతో బేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన విశ్వవిద్యాలయ అభివృద్ధికి తన ఆలోచనలను తెలియజేసి సహకరించాలని కోరారు. పాలక మండలి సభ్యులు ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి, ఆచార్య చంద్రమతి శంకర్, డా. మా దక్క, కొండవల్లి సుబ్బారావు, ముబీనా బేగం పాల్గొన్నారు.

# ఎస్టిమేట్ అంచనాల కమిటీ సభ్యులుగా ఎంపీ అవినాష్ రెడ్డి



పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ ఎస్టిమేట్ (అంచనాల) కమిటీ సభ్యునిగా ఎన్నికైన కడప పార్ల మెంట్ సభ్యుడుకి వైకాపా నాయకులు శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరి న్ని ఉన్నతమైన పదవులు పొందాలని కోరుకోవడం జరుగుతుందని ఈ అంచనాల కమిటీ అనేది పార్ల మెంటులో ఉన్న అన్ని కమిటిల్లో అత్యున్నత మైన కమిటీ. ఇందులో దేశం మొత్తం మీద 543 ఉన్న పార్లమెంట్ సభ్యులనుంచి 30 మందిని ఎన్నుకుంటారు. ఇందులో భాగంగా వైస్సార్సీపీ పార్టీ నుంచి కడప జిల్లా పార్లమెంట్ సభ్యులు అవినాష్ రెడ్డి ఎన్నికకావడం సంతోషం ఉందని భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని మనఃస్ఫూర్తిగా కోరుకోవడం జరుగుతుందని తెలియజేశారు

# అడవుల సంరక్షణ అందరి బాధ్యత

## అటవీ శాఖాధికారి వినీత్ కుమార్



కడప ప్రతినిధి మేజర్ న్యూస్ : అడవులను సంరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని అటవీశాఖాధి కారి వినీత్ కుమార్ అన్నారు. నేషనల్ ఫారెస్టు డే సందర్భంగా శుక్రవారం ఆయన "కడప నేటివ్ ఫారెస్ట్ రెస్టోరేషన్ ప్రాజెక్ట్ పోస్టర్"ను వారి కార్యాలయంలో విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూ అడవుల ప్రాముఖ్యత గురించి అయన వివ రించారు. మొక్కలు నాటడమే కాదు వాటిని సంరక్షించాలని అన్నారు. అడవులను కాపాడడా నికి అందరు కృషి చేయాలనీ అయన పిలుపునిచ్చారు. మన జిల్లాలోని నగర వనాలను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. అన్ని చర్యలు కల్పించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. బద్వేల్‌లో సెంచరీ ప్లాయ్వుడ్ ఫ్యాక్టరీ పక్కన నగరవనం, పొన్నతోట నగరవనం గండికోటకి దగ్గరలో ఏర్పాటు చేస్తునట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎన్.దివాకర్ సబ్ డిఎఫ్ఓ, ప్రొద్దటూరు, స్వామి వివేకానంద సబ్ డిఎఫ్ఓ బద్వేల్, కడప ఎఫ్ఆర్ఓ కె.ప్రసాద్, పోరుమామిళ్ల ఎఫ్ఆర్ఓ వై.రఘునాథ రెడ్డి, ఎఫ్ఆర్ఓ ప్రొద్దటూరు ఎం.హేమాం జలి, ఇతర అటవీ అధికారులు పాల్గొన్నారు.

# త్రాగునీటి ఇబ్బందులు లేకుండా చేస్తాం

**వేంపల్లె మేజర్‌న్యూస్:** వేంపల్లె పంచాయతీ పరిధిలోని ఆయా ప్రాంతాల్లో ఉన్న త్రాగునీటి ఇబ్బందులను తొలగించేందుకు చర్యలు తీసుకొంటున్నట్లు టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ లు పేర్కొన్నారు. శుక్రవారం వేంపల్లెలో శ్లోకా పాఠశాల సమీపంలో నూతనంగా త్రాగునీటి బోరును వేశారు. దీంతో నూతన బోరుకు టెంకాయ కొట్టి పనులు ప్రారభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీటి శాతం తగ్గి పోవడంతో వేంపల్లెలోని విశ్వనాథ్ రెడ్డి కాలనీ, రాజీవ్ కాలనీ, ఎస్సీ కాలనీ, రెడ్డయ్య కాలనీ, మారుతీ నగర్ కాలనీ లో ఉన్న నీటి బోర్లల్లో నీరు తగ్గి పోవడంతో ప్రజలు నీటి కోసం అల్లాడు తున్నారని చెప్పారు. ఈ విషయాన్ని పులివెందుల ఇన్ ఛార్జ్ బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో అయా ప్రాంతాల్లో నీటి బోర్లును వేసి నీటి ఎద్దడిని నివారించాలని ఆదేశించడం జరిగిందని చెప్పారు. త్రాగునీటి బోర్లు వేసేందుకు డిఎంఎఫ్ఓ నిధుల కింద రూ 1.50 కోట్లు మంజూరు చేసినట్లు చెప్పారు. 15 ప్రాంతాల్లో మోటర్లు, బోర్లు, పైపులు వేసేందుకు నిధులను ఖర్చు చేయడం జరుగుతుందని చెప్పారు. ఇప్పటికే రాజీవ్ కాలనీలో కూడ కొత్త బోరు వేయడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు ఎస్ టి షరీఫ్, మహమ్మద్ మహబూబ్ షరీఫ్, వీరబద్ర, గొటూరు నాగభూషణం, వేమ కుమార్, దక్కా రమేష్, గంగాధర్ రెడ్డి, భాస్కర్, వేంకటేష్, శివ, వెంకటపతి పాల్గొన్నారు.



# 27న ఉపసర్పంచ్ ఎన్నిక

**కమలాపురం మేజర్‌న్యూస్ :**

కమలాపురం మండల పరిధిలోని కోగటం గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ ఎన్నిక ఈ నెల 27న నిర్వహించనున్నట్లు ఈవోపీఆర్డి, కేజియా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కోగటం 10వ వార్డు నెంబర్ గా ఉండి ఉప సర్పంచ్ గా ఎన్నికైన నాగ ప్రసాద్ రెడ్డి గత ఏడాది వివిధ కారణాల రీత్యా తన ఉపసర్పంచ్ పదవికి రాజీనామా చేశారు. దీంతో ఎన్నిక అనివార్యమైంది. జిల్లాలో ఖాళీగా ఉన్న ఉప సర్పంచ్ ఎన్నికను ఈనెల 27న నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఉత్తర్వులు ఇచ్చింది. దీంతో ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహించనున్నట్లు ఆమె అందులో పేర్కొన్నారు. జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈ ఎన్నిక నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు.

# గ్రామాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

## ఎంపీడీవో రమణారెడ్డి



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంలో అధికారులతో పాటు ప్రజలు కూడా భాగస్వాములై బాధ్యతాయుతంగా ఉండాలని పోరుమామిళ్ల ఎంపీడీవో రమణారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మండలంలోని రాజాసాహెబ్ పేట పంచాయతీలో ఇంటింటి నుంచి చెత్త సేకరణ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఉపాధి పనులు, కూలీల హాజరు, తాగునీటి వనరుల పరిశీలన, చెత్త నుండి సంపద తయారీ కేంద్రం తదితర అంశాలను సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు కూడా తడి, పొడి చెత్తను హరిత రాయబారులకు వేరువేరుగా అందించాలని కోరారు. గత సోమవారం నుంచి వరుసగా రంగసముద్రం, పోరుమామిళ్ల, తిమ్మారెడ్డి పల్లె పంచాయతీలలో పరిశుభ్రత కార్యక్రమాలను పరిశీలించామన్నారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ వలి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# అడవులు,చెట్లు లేకుంటే మానవ జాతి మనుగడే లేదు

## పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి

వేంపల్లె మేజర్ న్యూస్:అడవులు, చెట్లు లేకపోతే మానవ జాతి మనుగడే లేదని పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ప్రపంచ అటవీ దినోత్సవం సందర్భంగా వేంపల్లి లో కాంగ్రెస్ నాయకులు మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి, పులివెందుల సమన్వయ కర్త ధృవకుమార్ రెడ్డిలు కలిసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ అడవులు, చెట్ల ప్రాముఖ్యతను ప్రజలకు అర్థమయ్యే విధంగా చెప్పడమే ప్రపంచ అటవీ దినోత్సవం అన్నారు. చెట్లు మనిషికి అవసరమైన ప్రాణవాయువును ఉత్పత్తి చేస్తాయని చెప్పారు.అడవులు మానవునికి కాయలు, పండ్లు, విత్త నాలు, కలప, వెదురు, బంక, పూలు, ఔషధాలు ఇస్తాయాని చెప్పారు. మన దేశంలో కేవలం 19 శాతం మాత్రమే అడవులు ఉన్నట్లు చెప్పారు. కాబట్టి అడవుల విస్తీర్ణాన్ని పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. మొక్కలు నాటడం ఎంత ముఖ్యమో వున్న చెట్లను కాపాడుకోవడం అంతకంటే ముఖ్యమని చెప్పారు. అశోకుడు చెట్లు నాటెను - జగన్ చెట్లు నరికెను అన్న రీతిలో వైసీపీ పాలన సాగిందని చెప్పారు. భద్రతా కారణాలు చూపి గతంలో జగన్ పర్యటన సంద ర్భంగా అధికారులు



చెట్లను నరికే వారని ఈ దుష్ట సాంప్రదాయాన్ని కొనసాగించ వద్దని కూటమి ప్రభుత్వానికి కాంగ్రెస్ విజ్ఞప్తి చేస్తున్నట్లు చెప్పారు. మొక్కలు నాటే కార్యక్రమం,చెట్లను రక్షించే కార్యక్రమం పవిత్ర కార్యక్రమంగా భావించాలని కాంగ్రెస్ శ్రేణులకు తులసి రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రమణ్యం, వేంపల్లె, వేముల మండలశాఖ అధ్యక్షులు బీగాల రామకృష్ణ, వెంకటేష్, ఉత్తన్న, బద్రి, సాయి, విజయ్, ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు.